# Presented By

Dr.K.Bade Saheb
Lecturer in History
Govt. Degree College
Nandikotkur
Kurnool Dist

# 19వ శతాబ్దం నాటి సాంఘిక, మత సంస్కరణ ఉద్యమాలు

క్రీ.శ. 1757 తర్వాత బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీ భారత్‌లో రాజకీయ అధికారానికి పునాదులు వేసింది. 1857 సిపాయిల తిరుగుబాటు తర్వాత యావత్ భారతదేశంపై రాజకీయ ఆధిపత్యాన్ని  సంపాదించింది.

ఆంగ్లేయులు ఇండియాలోని గ్రామీణ, ఆర్థిక వ్యవస్థను ధ్వంసం చేసి విదేశీ సరుకుల కోసం ఎదురు చూసే 'వలస దేశంగా' భారతదేశాన్ని తయారు చేశారు

ఆధునిక పాశ్చాత్య సంస్కృతి ప్రభావం ఫలితంగా భారత్‌లో నూతన చైతన్యం ఆవిర్భవించిందని ప్రముఖ చరిత్రకారుడు "ఆచార్య బిపిన్ చంద్ర" పేర్కొన్నారు ఆంగ్ల విద్య ప్రభావం వల్ల ఆంగ్ల విద్యను నేర్చుకున్నా అనేక మంది ఇండియన్స్ పాశ్చాత్య తత్వవేత్తలైన 'వోల్టేర్, రూసో-జేమ్స్-మిల్, జాన్-స్టువర్ట్ మిల్‌ల సిద్ధాంతాలను అవగాహన చేసుకున్నారు.

మేధో వికాసం కలిగిన భారతీయులు
సమాజంలోని అతి హీనమైన సతీ
సహగమనం, ఆడ శిశువు లను చంపడం
ప్రథమ సంతానాన్ని గంగాపాలు చేయడం,
భ్రూణ హత్య, కన్యా శుల్కాలు, వితంతువులపై
ఆంక్షలు, స్త్రీ విద్య, బాల్య వివాహాలు,
అంటరానితనం ఆనాటి దురాచారాలు
వివేకంతో మేల్కొన్న భారతీయులు సంఘ
దురాచారాలను తొలగించడానికి సాంఘిక
సంస్కరణలు చేపట్టారు. అయితే ఈ
సాంఘిక సంస్కరణలు మతంతో కలిసి
కొనసాగాయి. 'అనిబీసెంట్' పేర్కొన్నట్లు భారత
దేశంలో ఏ ఉద్యమమైనా చకచక జరగాలంటే
మతంతో ముడి పెట్టాలని పేర్కొన్నారు



ఆనాటి సమాజాన్ని ఆధునీకరించడానికి రాజా రామ్మోహన్‌రాయ్, దేవేంద్రనాథ్ ఠాగూర్, కేశవ చంద్ర సేన్, ఈశ్వర చంద్ర విద్యా సాగర్, సర్ సయ్యద్ - అహమ్మద్ ఖాన్, అమీర్ అలి, మహమ్మద్ ఇక్బాల్, దయానంద సరస్వతి, రామకృష్ణ, పరమహంస, స్వామి వివేకానంద, అనిబిసెంట్, దాదాభాయి నౌరోజీ, ఫిరోజీయ్ తదితరులు సాంఘిక మత సంస్కరణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు.

19వ శతాబ్దపు భారతీయ సాంఘిక మత
పునరుజ్జీవనోద్యమానికి 'రాజా రామ్మోహన్‌రాయ్" పితా
మహుడు.భారతీయ సంస్కృతిపై పాశ్చాత్య ప్రభావం
ఆవిర్భవించిన నవయుగ వైతాళికుడు
బ్రిటిష్ రెవెన్యూ అధికారి 'జాన్‌డిగ్బీ' వద్ద గుమాస్తాగా చేరి
అతని ప్రోత్సాహంతో లాటిన్, గ్రీకు భాషలు నేర్చుకొని అనేక
గ్రంథాలను అధ్యయనం చేశాడుఉపనిషత్తులను, వేదాంత
సూత్రాలను బెంగాలి భాషలోకి అనువదించాడుపారశీక
భాషలో "ఏకర్త సిద్ధాంతాలకొక కానుక" అనే వ్యాసం
ప్రచురించాడు. హిందూ మతాన్ని సజీవం చేయుటకు 1815
కలకత్తాలో 'ఆత్మీయ సభ'ను స్థాపించాడు.

1828లో బ్రహ్మ సమాజాన్ని స్థాపించాడు. ఏ విధమైన పూజలు లేకుండా అన్ని మతాల వారు ప్రార్థనలు చేసుకొనుటకు బ్రహ్మ మందిరాన్ని నిర్మించాడు

**బ్రహ్మ సమాజ సిద్ధాంతాలు:**

భగవంతుడు ఒక్కడే

మానవులందరూ సమానులే

సర్వమత సారాంశం ఒకటే

భగవంతున్ని నిర్మలమైన మనస్సుతో ధ్యానించాలి

మోక్షానికి మార్గం మానవుని - సత్ప్రవర్తన, మరియు భగవత్ ధ్యానం

రాజా రామ్మోహన్‌రాయ్ కృషి వల్ల ఆనాటి గవర్నర్ జనరల్ 'లార్డ్ విలియం బెంటిక్' 1829లో సతీ సహగమన నిరోధ చట్టాన్ని ప్రవేశపెట్టాడు


# స్వామి వివేకానంద

స్వామి వివేకానంద '1863 జనవరి 12'న విశ్వనాథదత్త భువనేశ్వరిదేవిలకు కలకత్తాలో జన్మించాడు. వివేకానంద అసలు పేరు 'నరేంద్రనాథ్ దత్త. సంస్కృత, ఆంగ్ల భాష పారంగతుడై పాశ్చాత్య దేశ చరిత్రలు తత్వ, తర్క శాస్త్రాలను అభ్యసించినవాడు. స్వామి వివేకానంద చాలా సార్లు దేవుడున్నాడా లేదా అన్న విషయంపై చర్చలు జరిపాడు. చివరికి 'రామకృష్ణ పరమహంస' ద్వారా సత్యాన్ని కనుగొన్నాడు.



# స్వామి దయానంద సరస్వతి

1875లో ఆర్య సమాజాన్ని స్థాపించాడు తన భావాల ప్రచార నిమిత్తం 'సత్యార్థ - ప్రకాశిక' పత్రికను ప్రారంభించాడు



# 3.ఆర్య సమాజం – స్వామి దయానంద సరస్వతి

1824లో సౌరాష్ట్రలోని "టంకార" గ్రామంలో జన్మించాడు. బాల్యంలో ఇతనికి 'జయమూల శంకర్, దయా శంకర్ అనే పేర్లు గలవు. మధురలోని 'విరజానందుడు' అనే అంధ సన్యాసి వద్ద శిష్యరికం చేసి వేద విద్యలను అభ్యసించాడు. గురువుగారి కోరిక ప్రకారం 'వైదిక' మత ప్రచారానికి పూనుకున్నాడు

**సిద్ధాంతాలు:**

వేదాలే – మూలాధారాము

పురాణాలు – ఇతిహాసాలు ప్రామాణికం కావు

భగవంతుడు ఒక్కడే

వేదాలు విశ్వ జ్ఞానానికి మూలాలు

హిందూ మతం అన్ని మతాలకంటే గొప్పది


1893 అమెరికాలోని చికాగో నగరంలో జరిగిన సర్వమత మహా సమ్మేళనానికి హాజరై ప్రసంగించాడు. 1896 వరకు అమెరికా, ఐరోపా పర్యటించి ఇండియాకి తిరిగొచ్చి 1877లో 'రామకృష్ణ మిషన్'ను స్థాపించాడు. స్వామి వివేకానంద మానవసేవయే మాధవ సేవ అనే సిద్ధాంతంతో రామకృష్ణ మిషన్ సేవా కార్యక్రమాలను ప్రారంభించాడు. వివేకానందుడు యువతకు ఆదర్శంగా నిలిచాడు. "లేవండి – మేల్కొనండి మీ దేశాన్ని ఒక గొప్ప త్యాగం అవసరం యువకులే ఈ త్యాగం చేయగలరు అంటూ యువతరాన్ని ప్రేరేపించాడు. 39వ ఏట 1902లో స్వర్గస్తులయ్యారు. వివేకానంద జన్మదినాన్ని 'జాతీయ యువ దినోత్సవం'గా జరుపుకుంటారు

# 6. అలీఘర్ ఉద్యమం – సర్ సయ్యద్ అహమ్మద్ ఖాన్

భారత్‌లోని ముస్లింలు 19వ శతాబ్ధం నాటికి 'విద్య అభివృద్ధి'లో వెనుకబడినారు. మారుతున్న సమాజాన్ని అర్థం చేసుకుని ప్రగతి పథంలో పయనించడం జరగలేదు. ఇటువంటి పరిస్థితుల్లో 'సర్ సయ్యద్ అహమ్మద్ ఖాన్' ముస్లిం సాంస్కృతిక – పునరుజ్జీవన రథ సారథిగా పేరు పొందాడు. ముస్లింలు ఆంగ్ల విద్యను పాశ్చాత్య భావాలను ద్వేషిస్తున్నారని గ్రహించిన 'ఖాన్' ముస్లింలకు ఆంగ్ల విద్య నేర్పాలని నిశ్చయించుకున్నాడు. ఆంగ్లేయుల సహకారంతో 'అలీఘర్'లో

# శ్రీమతి అనిబిసెంట్

దివ్యజ్ఞాన సమాజంలో ముఖ్యపాత్ర పోషించిన శ్రీమతి అనిబిసెంట్ – ఐర్లాండ్ వనిత. విద్యా వంతురాలు. ఈమె 1893లో ఇండియాకు వచ్చింది. దివ్యజ్ఞాన సమాజానికి నాయకురాలై హిందువుల్లో "సాంఘిక మత సంస్కరణ" ఉద్యమానికి కృషి చేసింది. హిందువుల్లో "సాంఘిక, రాజకీయ చైతన్యం రావాలంటే అందరూ విద్యావంతులు కావాలి 'అడయార్,వారణాసి, మదనపల్లి' విద్యాలయాలు స్థాపించి జాతీయ విద్యకు గణనీయమైన కృషి చేసింది.




1875లో ఆంగ్లో – ఓరియంటల్ కళాశాలను స్థాపించాడు. ఈ కళాశాల ప్రిన్సిపల్‌గా 'థియోడోర్–బెక్'ను నియమించాడు. అలీఘర్ కాలేజి 1920 నాటికి 'అలీఘర్ విశ్వవిద్యాలయం'గా రూపొందింది. ముస్లింలలో 'ఫరాదా' పద్ధతి పోవడానికి స్త్రీలు విద్యాభ్యాసం చేసేటట్లు ప్రయత్నించాడు.

'తహజిల్–ఉల్–అకలక్' అనే పత్రికను ప్రారంభించాడు. అహమ్మద్‌ఖాన్ తర్వాత సయ్యద్ అమీర్ అలీ మౌల్వి చిరాగ్ అలీ, సర్‌షేక్ మహమ్మద్ ఇక్బాల్ కొనసాగించారు. దేశంలోని ముస్లిం సేవల కోసం అనేక 'అంజుమన్'లను స్థాపించడం జరిగింది

# Sir syed ahmed khan and Aligarh Muslim University,Lucknow



## పారశీలలో సంఘ సంస్కరణోద్యమం:

భారత్‌లోని పారశీయులు 'జొరాష్టర్' మతాన్ని అవలంబించేవారు. 1851లో రెహన్నుమయి - మజ్దె - దాయస్నాన్' సభ అనే మత సంస్కరణ సంఘాన్ని స్థాపించాడు. పారశీ- సంస్కర్తలలో కెఆర్ కామ, బిఎం మలబారి, నౌరోజి ఫర్దోంజీ, దాదాభాయి నౌరోజీ, ఎస్ఎస్ బెంగాలీలు ప్రముఖులు.

## సిక్కుల – మత సంస్కరణోద్యమం:

సిక్కులు అమృత్‌సర్‌లో 'కాల్సా' కళాశాలను స్థాపించాడు. గురుద్వారాలను నిర్వహించే అవినీతిపరులైన మహంతులను తొలగించి – సిక్కుమత సంస్కరణ కోసం 'శిరోమణి – గురుద్వార ప్రబంధక' కమిటీని స్థాపించారు. ఈ ఉద్యమం మూలంగా సిక్కులు రాజకీయ శక్తులుగా ఎదిగారు

## ఉద్యమ ఫలితాలు:

ఉద్యమాలు మధ్యతరగతి విద్యావంతులను ప్రభావితం చేసాయి. కానీ వాటి ప్రభావం ఎక్కువగా విద్యావంతులకే పరిమితమైంది.

ఉద్యమాల ఫలితంగా దేశంలో చైతన్యం ఏర్పడి జాతీయోద్యమానికి దోహదం చేసింది

ప్రజల్లో ఏర్పడ జాతీయతా భావం 'దేశభక్తి'గా పరిణమించింది

ఆనాటి సమాజమండలి 'సాంఘిక దురాచారాలను రూపు మాపడానికి సహకరించాయి

మతం, సమాజం కొన్ని మార్పులను సంతరించుకున్నాయి